


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21 జూలై 2024 8 పేజీలు

# అధినాయకుల ఆధిపత్య పోరు

## అయోమయంలో కాంగ్రెస్ క్యాడర్

- జగిత్యాలలో చర్చనీయంగా మారిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల దోరణి....
- ఇద్దరి మధ్య సయోధ్య కుదిరేనా,కుదిరిచ్చేనా...
- పక్కదారి చూస్తున్న కిందిస్థాయి క్యాడర్...







సూర్య రాయికల్

జగిత్యాల నియోజకవర్గం అంటేనే దేశ,రాష్ట్ర రాజకీయాలలో గొప్ప పేరు ఉన్న నియోజకవర్గం. అలాగే రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయిలో రాజకీయ నాయకులను అందించిన నియోజక వర్గం.ఆనాటి రజాకారుల ఉద్యమం నుండి మొన్నటి తెలంగాణ ఉద్యమం వరకు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిన గడ్డ జగిత్యాల.అటువంటి పేరున్న జగిత్యాల నియోజకవర్గం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల నియోజకవర్గంలో రాజకీయ రణరంగంలో ఒకరికొకరు పోటీపడి,ఒకరి కంటే మరొకరు పై చేయిగా ప్రజల మధ్య వుంటూ, జగిత్యాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న అధినాయకుల మధ్య అంతర్గతంగా ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. దీంతో సొంత పార్టీ లోనే నాయకులు,కిందిస్థాయి కార్యకర్తలు వర్గాలుగా చీలిపోయి,కిందిస్థాయి క్యాడర్ మొత్తం అయోమయంలో పడిపోయి,పక్కదారులు చూస్తున్నట్లు నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి (మిగతా 2లో)

### అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం

## చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి 2లో



### భారీ వర్షాల దృష్ట్యా

## జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల 2లో



# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

- సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్ ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ
- 8,9,10వ తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్
- విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా
- పాఠశాలలోని వంటశాల, స్టోర్ గది, బాలుర టాయిలెట్ల పరిశీలన.
- గైర్హాజరైన ఉపాధ్యాయుల పై చర్యలకు ఆదేశాలు జారీ





సూర్య రాజన్న సిరిసిల్ల.

విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని గీత నగర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భగా 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , గణితం, బౌతిక శాస్త్రాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానాల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు గణితం, ఆంగ్లం సబ్జెక్ట్ లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలని ఆదేశించారు.ఇప్పటి నుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని (మిగతా 2లో)

## జోరుగా కురుస్తున్న వర్షాలు....

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ఉధృతం కావటంతో జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం నుండి రాత్రి వరకు ముసురు వానతో వాతావరణ పూర్తిగా మారిపోయింది. రోడ్లన్నీ జలమయ మయ్యాయి. దీంతో బయటకు అడుగుపెట్టలేని పరిస్థితి నెలకొంది.

రంజిత్ సూర్య ఫోటోగ్రాఫర్.. కరీంనగర్



# సహకార సంఘ పాలక వర్గాలలోనూ రిజర్వేషన్ అమలు చేయాలి

## -మాజీ మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్



**సూర్య, చొప్పదండి**

మార్కెట్ చైర్మన్ పదవిలో రిజర్వేషన్లు తీసుకొచ్చి కొందరికే పరిమితమైన చైర్మన్ పదవులను దళితులకు బీసీలకు చైర్మన్ పదవులు దక్కేలాగా అవకాశం కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మార్కెట్ చైర్మన్ అనేవి ఒక వర్గానికి గతంలో పరిమితమైనవని బడుగు బలహీన వర్గాలు అట్టడుగు వర్గాలు ఆ స్థానంలో చేరుకోవడానికి సాధ్యం కాలేదన్నారు. కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్లు పెట్టి ఎస్సీ బీసీలకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే నేడు చొప్పదండి మార్కెట్ కు దళితునికి చైర్మన్గా అయ్యే అవకాశం మొట్టమొదటిసారిగా కలిగిందని తెలిపారు. సింగిల్ విండో చైర్మన్లు కూడా ఒక వర్గానికి సంబంధించిన వారే ఎల్లప్పుడు అవుతుండడంతో బడుగు బలహీన వర్గాలు అట్టడుగు వర్గాలు, దళితులు, బీసీలు ఆ స్థానాన్ని చేరుకోవడంలో ఇబ్బంది కలుగుతుందని సింగిల్ విండోలు కూడా రిజర్వేషన్లు ప్రకటించినట్లయితే అన్ని వర్గాలకు న్యాయం చేసిన వారు అవుతారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగిల్ విండోలో రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించాలని తెలిపారు. ఈ రాష్ట్రంలోని ముఖ్యంగా దళితులు, బీసీలు ఎప్పటికీ కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ఎంతోమందికి ఎస్టీలకు రిజర్వేషన్ల ద్వారానే న్యాయం చేసిన ఘనత కేవలం కేసీఆర్ దని కొనియాడారు. తెలంగాణలోని అన్ని వర్గాలు అన్ని కులాలు సమానంగా ఉండాలన్న ఉద్దేశంతోనే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రిజర్వేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎవరు సిఎం అయినా రిజర్వేషన్ ను కొనసాగించే విధంగా నిర్ణయం తీసుకున్న గొప్ప నాయకుడు కెసిఆర్ అన్నారు. దేశ చరిత్రలో నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఏకైక వ్యక్తి కెసిఆర్ తెలిపారు.

# రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**సూర్య చిగురు మామిడి**



రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని కాంగ్రెస్ పార్టీ చిరుమడి మండల నాయకులు బోయిన వంశీకృష్ణ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఋణ మాఫీ విషయంలో హుస్నాబాద్ నియోజకవర్గం రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురు మామిడి మండల ప్రజల తరపున ప్రత్యేకతలు తెలియజేశారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని, భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని, ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లో లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో అరకొరగా మాఫీ చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని మొదటి విడుత తరువాత లక్ష 50 వేలు, మరో విడుతకి 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుంది. తొలివిడతగా లక్ష లోపు ఉన్న రుణాలను గురువారం (జులై 18న) మాఫీ చేసింది. త్వరలోనే లక్షన్నర వరకు, ఆగస్టు 15లోపు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మరొకసారి మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదములు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీని రైతు ప్రభుత్వంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు నడుస్తుందని తెలిపారు.

### రాష్ట్ర స్థాయి ఉత్తమ రక్త దాత

# అవార్డు గ్రహీతగా గాలిపెల్లి కుమార్

**సూర్య కరీంనగర్ టౌన్**



సమాజానికి తన వంతు సేవనందించాలని దృక్పథంతో ఎంతోమందికి ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తున్న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలిపెల్లి కుమార్ సామాజిక కార్యకర్తగా, రక్తదాన మోటివేటర్ గా ఎంతమంది జీవితాలలో వెలుగులు వెలిగించిన ఆశాజ్యోతిగా నిలుస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక కార్యకర్తల అవార్డు ప్రధాన ఉత్సవంలో సమాజం పట్ల తన ప్రేమ అభిమానాన్ని చాటుతూ తనకంటూ సమాజంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న గాలి పెల్లి కుమార్ ని ఉత్తమ రక్త ధాత అవార్డుతో ముసీరబాద్ ఎంఎల్ఏ,సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర ఇంటర్నేషనల్ వైస్ ఆఫ్ ఫెడరేషన్ సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గాలిపల్లి కుమార్ మాట్లాడుతూ అత్యున్నత ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, అత్యున్నతమైన ఉత్తమ పూరస్కార అవార్డుకు ఎంపిక చేసినందుకు వైశ్య ఫెడరేషన్ కమిటీ సభ్యులకు, వైశ్య మిత్రులకు, వైశ్య పెద్దలకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి సంబంధించిన సామాజిక కార్యకర్తలు, పలు స్వచ్ఛంద సేవా సంస్థల కమిటీ సభ్యులు వైశ్య ఫెడరేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో

# ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచంలో చెస్ క్రీడకు ప్రత్యేమైన స్థానం ఉన్నదని , ఈ క్రీడను ఆడడా నికి చాలా మంది ఆసక్తి చూపుతున్నా రని పాఠశాల నిర్వాహకులు తెలిపారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిం చినటువంటి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చెస్లో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా ఏకా గ్రత ద్వారా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పా రు. చెస్ క్రీడ ద్వారా లభించే లాభాలు మరే ఇతర క్రీడల్లో సాధ్యం కాదని చెప్పారు. ఈ క్రీడ ద్వారా ప్రత్యేకంగా విద్యార్థులకు పోటీతత్వంతో పాటు సత్సంబంధాలు ఏర్పరిచే విధంగా ఉంటాయని తెలుపుతూ ప్రతి విద్యార్థి చెస్లో పాల్గొని వాటిలోని విషయాలను సముచితంగా తెలుసుకొని వివిధ పోటీలలో పాల్గొనాలని వారు సూచించారు. చెస్ ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు. వేడుకలలో భాగంగా 6,7 తరగతి విద్యార్థులకు పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపామని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 200 మందికి పైగా పాల్గొని వారి మేధాశక్తిని, సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలు చాలా ఉత్కంటగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోటీ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎస్ఐగా జి.అనూష

**సూర్య చొప్పదండి**




చొప్పదండి ఎస్ఐగా జి.అనూషను నియమిస్తూ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. చొప్పదండిలో ఎస్ ఐ గా పని చేసిన ఉపేంద్ర చారిని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో కరీంనగర్ కమిషనరేట్లో లో పని చేసిన జి. అనూషను చొప్పదండికి బదిలీ చేశారు. అనూష గతంలో చొప్పదండి సర్కిల్ పరిధిలోని రామడుగు ఎస్ఐగా కూడా పని చేశారు.

# యువత గంజాయికి దూరంగా ఉండాలి

## -యుప్ టివి అధినేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో యువకులు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే, జీవితాన్ని నాశనం చేసుకోకుండా ఉండాలంటే గంజాయికి దూరంగా ఉండాలనియుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి తెలిపారు. గంజాయి తీసుకోవడము ద్వారా ప్రధానంగా నేరుగా మెదడు పైన.. కేంద్ర నాడి వ్యవస్థ తో పాటు తదితర వ్యవస్థల పైన దారుణమైన దుష్ప్రభావాలు చూపుతాయని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత, విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై, వాళ్ళకి వాళ్ళే నేరాలకు పాల్పడతారని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన వివరించారు.

# నూతన అర్బన్ బ్యాంక్ పనుల పర్యవేక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గంగాధర లో అర్బన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ పనులను కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డిపర్యవేక్షించడం జరిగింది. ఆగస్టు మొదటి వారంలో పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం సిద్ధం చేయవలసిందిగా సీఈఓని ఆదేశించడం జరిగినది. ఆగస్టు 15 లోపు గంగాధర బ్రాంచ్ (మధురా నాగర్, గంగాధర ఎక్స్ రోడ్)ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగాప్రారంభోత్సవం చేసి ప్రజలకు అందుబాటులో తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ పిఐసి మెంబర్స్ మడుపు మోహన్ ముక్క భాస్కర్, బ్యాంక్ సీఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జ్యోతిష్మతి కళాశాలలో విద్యార్థులకు

# క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ డాటా అనలిటిక్స్ పైన శిక్షణ కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండల పరిధిలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో Edunet foundation associates trainer Mrలక్ష్మణ్ రావు ద్వారా కళాశాల విద్యార్థుల క్లౌడ్ కంప్యూటింగ్ అండ్ డాటా అనలిటిక్స్ పైన 18 -07-2024 నుండి 20-07-2024 మూడు రోజులు బీటెక్ ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ను IBM, Code Unnathi ,Edunet foundation and SAP ,Taskద్వారా వివిధ సరికొత్త టెక్నాలజీస్ పైన విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వబడింది . ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం SAP కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఇనిషియేటివ్ భాగంగా జ్యోతిష్మతి కళాశాలలో స్థాపించిబడిన సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ల్యాబ్ సహాయంతో నిర్వహిస్తున్నారు. ఈ ట్రైనింగ్ ద్వారా విద్యార్థులు డాటా అనలిటిక్స్ ప్రాజెక్టులలో అనుభవాన్ని పొందారు. ఐబిఎం కోర్సు శిక్షణ బయట నేర్చుకోవాలంటే ఒక గంటకి 80 డాలర్లు ఖర్చు అవుతుంది. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు విద్యార్థుల యొక్క భవిష్యత్తును ఆలోచించి కళాశాలలో శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యం పెంపొందించుకొని ప్రపంచవ్యాప్తంగా ధ్రువీకరించబడిన సర్టిఫికెట్స్ అందుకుంటారు. ఈ సర్టిఫికెట్స్ ద్వారా విద్యార్థులు బీటె క్ పూర్తి చేసుకున్నాక భవిష్యత్తులో మెరుగైన కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు సులువుగా పొందవచ్చు అని తెలిపారు. ఈ సదవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను పొందాలని కళాశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతి ష్టలు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ రావు డిన్ అకాడమిక్స్ డాక్టర్ పీ కే వైశాలి సిఎస్సి విభాగాధిపతి డాక్టర్ జగదీశాన్ కోఆర్డినేటర్ సింధు షా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో ఆర్య వైశ్య స్వచ్ఛంద సంస్థ మహిళలు ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని శనివారం జరుపుకున్న గోరింటాకు ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుభకార్యాల్లో గోరింటాకు ప్రత్యేక స్థానం ఉంటుందని, శరీరంలోని వేడిని గ్రహించి చల్లద ´నాన్ని ఇస్తుందన్నారు. చర్మవ్యాధులకు సంబంధించిన వ్యాధులు రాకుండా కాపాడుతుందని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళ వలందరూ గోరింటాకును ఇష్టపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముక్క అరుణ, కటకం అరుణ, క్యాస భారతి, కటకం జ్యోతి, శ్రీకోఠి త్రివేణి, శివనాథుని స్వప్న, నగునూరి శైలజ, గోలి హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## ...జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### ...డ్రగ్స్, గంజాయి నివారణలో భాగస్వాములు కావాలి.

### ...గంజాయి రహిత జిల్లాగా మార్చడమే మా లక్ష్యం.

**సూర్య మెట్‌పల్లి**

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని. డ్రగ్స్, గంజాయి నివారణలో భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే మిషన్ పరివర్తన కార్యక్రమం లో భాగంగా శనివారం మెట్‌పల్లి లోని నరేంద్ర డిగ్రీ కళాశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు,అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని సూచించారు. యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాల




కు బానిసని కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్‌స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించి సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నివారణలో యువత పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ ఉమ మహేశ్వర రావు, సి.ఐ నిరంజన్ రెడ్డి, ఎస్.ఐ లు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, నవీన్, శ్యామ్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భేటీ బచావో భేటీ పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి పాఠశాలలో మహిళా సాధికా రత టీం వారు శనివారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా స్కూల్ మేనే జ్మెంట్ కమిటీ వారితో, మొదటగా బేటి బచావో బేటి పడావో పథకం గురించి, మహిళా హక్కుల గురించి సాధికారత గురించి చెప్పారు. తర్వాత బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించారు. పోక్సో చట్టం గురించి, సెల్ ఫోన్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి, పిల్లల లో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి అని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్స్, ఉపాధ్యాయులు, మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ మిషన్ కోఆర్డినేటర్ కే. అశ్విని ,టీమ్ మెంబర్స్ గౌతమి, విద్యార్థిని విద్యార్థులను పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని ఐలాపూర్ రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన భూములలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వాటిని వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ శనివారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.సర్వే నెంబర్ 13 99 లో 0-26 , 14 92లో 3-17, 1505 లో1-25, 1521లో1-24 గుంటల భూమి కలదనిఈ భూమిని గతంలో దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు కొలతలు చేసి హద్దులు ఏర్పాటు చేశారని, కానీ కొందరు ఈ భూమిపై కన్నేసి ప్రక్కన ఉన్న సర్వే నెంబర్లలో ఉన్న భూములలో కొంత భూమిని కొనుగోలు చేసి, ఈ దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో హద్దులు చూపిస్తూ ఆక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారు అని దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేసి, అక్రమ నిర్మాణాలు చేసే వ్యక్తులపై మున్సిపల్ చట్ట ప్రకారము చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## గొలుసుకట్టు కాలువల్లో పూడిక వల్ల జగిత్యాలకు ఎలాంటి ముప్పు లేదు

**-ఎస్సారెస్పీ ఈఈ ఖాన్**

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రం శివార్లలోని చెరువులను అనుసంధానం చేస్తూ నిర్మించిన గొలుసు కట్టు కాలువలు పూడిక వల్ల జగిత్యాలకు ఎలాంటి ముప్పు లేదని ఎస్సారెస్పీ ఈఈ ఖాన్ అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని చింతకుంట నుండి కండ్లపల్లి చెరువు, ధరూర్ చెరువుల మధ్య నిర్మించిన గొలుసు కాలువల్లో పూడిక నిండి పట్టణానికి ముంపు ప్రమాదం పొంచి ఉందని తాను పేర్కొన్నట్లు సూర్య దిన పత్రికలో ఈ నెల 19 న ప్రచురితం అయ్యిందన్నారు. అయితే ఈ విషయమై క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఈ కాలువల పూడిక వల్ల పట్టణానికి ఎలాంటి ముంపు ముప్పు లేదని ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**సూర్య ధర్మపురి:**



గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లా ధర్మపురి, మండలంలోని రాయపట్నం గోదావరి నది పరివాహక ప్రాంతాలను శనివారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రానికి వచ్చి గోదావరి స్నానం చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా నదిలో లోతట్టు ప్రాంతాలకు వెళ్లకుండా కంచె ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నదీ తీరాన భారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను, జాలర్లను గోదావరి నది వద్ద అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి ప్రవాహ పెరుగుదలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారిని, ధర్మపురి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ కృష్ణచైతన్య లకు ఆదేశాలు జారీ చేశారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాటలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం

**-జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ**

**సూర్య బీర్పూర్**



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామం లో గల అంగన్వాడీ కేంద్రాలలో జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ ఆధ్వర్యంలో శనివారం రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలకి సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించి తల్లులకు ప్రీస్కూలు సిలబస్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి వాణిశ్రీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో కొత్త ప్రీ స్కూల్ సిలబస్ ఆధారంగా అంగన్వాడి కేంద్రాన్ని కార్నర్ తో సహా తయారుచేసి పిల్లలకు తల్లులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని అన్నారు . రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలి అని అన్నారు. చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అమ్మనుమర్పించే విధంగా వండి పెడతాం అని అన్నారు . అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలి అని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రావణి ,హేమలత, స్వరూప, సూపర్వైజర్స్ నీలిమ , శైలజ , లత , హెల్త్ సిబ్బంది మరియు అంగన్వాడీ టీచర్స్ గంగ లక్ష్మి విజయలక్ష్మి రమాదేవి , అంగన్వాడి ఆయాలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలి

**-పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య- కోరుట్ల / కథలాపూర్**



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని,స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బీట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని,డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతు న్నాయని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించితే ప్రమాదాల నివారణను అరికట్ట వచ్చని అన్నారు.నూతన చట్టాలు, సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పిం చాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన వెంట డిఎస్పీ ఉమ మహేశ్వర రావు, సిఐ సురేష్ బాబు ,ఎస్ఐ నవీన్ కుమార్ , హె సి లు శ్రీనివాస్, మధుకర్,లీలా నాయక్,పురుషోత్తం,,రాజు,,కీర్తన ఉన్నారు.

## ముత్యం పేటలో మహిళ సాధికారత అవగాహన

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని ముత్యం పేట గ్రామంలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్థిక స్వలంబన దిశగా అడుగులు వేసేందుకు.. స్వయం ఉపాధి పొందేందుకు..మహిళా సాధికారత గురించి, మహిళలకి ఆర్థిక అభివృద్ధి గురించి,భేటీ బచావో బేటి పడావో పథకంగురించి, ఆడపిల్ల చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీసీలు శశి కుమార్, కృష్ణమోహన్ లీడ్ బ్యాంకు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కోట మధుసూదన్, మహిళా సంఘం సభ్యులు,మహిళా సాధికారత కేంద్ర బృందం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, హేమశ్రీ సఖి కేస్ వర్కర్ శారద మహిళలు తదితరులు పాల్గొన్నారు

# వీడిన మహిళ హత్య మిస్టరీ .....

**- అప్పు అడిగినందుకే మహిళను హత్య చేశారు -ఇంట్లో చంపి గోనెసంచిలో మూటకట్టి బావిలో వేశారు**
**- హత్యలో పాల్గొన్న ముగ్గురు అరెస్ట్ -గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**సూర్య ముత్తారం**





ముత్తారం మండల కేంద్రంలో ఈ నెల 8వ తేదీన వ్యవసాయ బావిలో తేలిన గోనెసంచి మూటలో దొరికిన మహిళా మృతదేహంతో ముత్తారం ప్రాంతంలో సంచలనంగా మారిన విషయం తెలిసినదే. మహిళ అత్య మిస్టరీ ఎట్టకేలకు పోలీసులు సేదించారు. అప్పు అడిగి నందుకే మహిళను హత్య చేసి గోనెసంచిలో మూటగట్టి బావిలో పడవేశారని గోదా వరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంథని పోలీస్ స్టేషన్ లో శనివారం విలేకర్ల సమావేశంలో మంథని సీఐ వెంకటేశ్వర్లు, ముత్తారం ఎస్ఐ మధుసూధన్ రావులతో కలిసి నిందితుల వివరా లను తెలిపారు. ఈ నెల 5వ తేదీన ముత్తారంకు చెందిన అమ్ము రజీత అలియస్ లావణ్య తన ఇంటి సమీపంలోని పెరక రాజేశ్వరి (65) వద్ద అప్పుగా ఒక లక్ష యాభై వేల రూపాయలను తీసుకున్నారు. రాజేశ్వరి తరుచూ అప్పు డబ్బులు ఇవ్వమని అడిగినందుకు ఆగ్రహంతో ఈ నెల 5వ తేదీన అప్పు ఇస్తానని రాజేశ్వరిని నమ్మించి ఇంటికి పిలిచిన లావణ్య మరో వ్యక్తి కుక్కముడి తిరుపతి తో పాటు భర్త రవి అలియాస్ రమేష్ తో కలిసి ఇంట్లో గొంతు నులిమి చంపి అదే రాత్రి రెండు వరుకు సంచులు ఒక గోనెసంచిలో మూటకట్టి ముత్తారం నుండి పారుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని గుర్రాల వాగు సమీపాన గల వ్యవసాయ బావిలో పడవేశార న్నారు. హత్యలో పాల్గొన్న ముగ్గురిని శనివారం ఉదయం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మధుసూధన్ రావు లు అరెస్ట్ చేశారని తెలిపారు. అప్పు ఇచ్చిన రాజేశ్వరి తమను తరచుగా డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులు పెట్టేదని, అందుకే ఆమెను హత్య చేసి, రాజేశ్వరి ఒంటి పై ఉన్న బంగారం తీసుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందుతులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చామన్నారు. హత్య చేసిన నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్ఐ లతో పాటు కానిస్టేబుల్స్ దుబాసి రమేష్, బాలగాని కిరణ్, రమేష్, సంతోష్ కుమార్ లను ఏసీపీ అభినందించారు.

## ఐదు ఏళ్లలోపు పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలని స్థానిక అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ని అంగన్వాడి కేంద్రాలలో అమ్మ బాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండున్నర సంవత్సరంలో నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలని అంగన్వాడి కేంద్రానికి పంపించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ సావిత్రి తల్లులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా సూపర్వైజర్ సావిత్రి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడిలో చేర్పించాలని, ఆటపాటలతో కూడిన విద్యఉంటుందని, ప్రీస్కూల్ విద్యతో బిడ్డ సంపూర్ణ అభి వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 15 నుంచి 20వ తే దీ వరకు ఉంటుందన్నారు. మండలం లోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని, విధిగా తప్పనిసరి ప్రతి అంగన్వాడి కేంద్రంలో టీచర్లు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తల్లులకు మెదడు అభివృద్ధి, బాల్య రంబదశ పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతానికి పిల్లల సంఖ్యను పెంచేలా తల్లిదండ్రులు సహకరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడి బడిబాటలో భాగంగా ఆరుగురు పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీకాంత్, అంగన్వాడి టీచర్లు రజిత, సునీత, స్వరూప, హాజీరా, సుమలత, ఆయా గట్టమ్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## చెరువుకు గండి పెట్టిన దుండగులు

**- కొట్టుకుపోయిన చేప పిల్లలు**
**- ఐదు లక్షల నష్టం వాటిల్లింది ... మత్స్యకారులు**

**సూర్య జూలపల్లి**



మండలంలోని వెంకట్రావుపల్లె ఊర చెరువుకు శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గండిపెట్టగా చెరువు నీళ్లతో పాటు చేప పిల్లలు కొట్టుకుపోయా యని సుమారు ఐదు లక్షల రూపాయల నష్ట పోయామని చెరువులో చేపలు పెంచుకుంటూ జీవనం సాగిస్తున్న 200 మంది వడ్కాపూర్ ముదిరాజులు ఉపాధిని కోల్పోయామని గండిపెట్టిన దుండగులను పట్టుకుని శిక్షించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, చెరువును పునరుద్ధరించి బ్రతుకుతెరువు కల్పించాలని తహసిల్దార్ బషీరుద్దీన్ కు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు స్వామి,ఉపాధ్యక్షులు జెట్టి సతీష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.

## గంజాయి, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా గాయత్రి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంజాయి తదితర మాదగద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని, విద్యార్థులు గంజాయి మాదక ద్రవ్యాలకు, సిగరెట్, గుట్కా, ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లకు ఆకర్షితులు కావద్దని, వాటి కి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవొద్దని,అంతేకాకుండా విద్యార్థులు చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎటువంటి చెడు అలవాట్లు లేకుండా తమ తల్లీ తండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని తెలియచేసారు. ఎవరైనా గంజాయి అమ్మినా, పీల్చిన తమ దృష్టికి తేవాలని, గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరు తమ వంతుగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ డి రౌఫ్ ఖాన్ , రూరల్ ఎస్సై మల్లేష్ ,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.

## 186 ఖాళీ క్వార్టర్ లు...23 మంది తీసుకున్నారు

**-క్వార్టర్స్ కేటాయింపు కౌన్సిలింగ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర.సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం-3 &అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగు లకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కొరకు శనివారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 186 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 86 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 24 మంది ఉద్యోగులు హాజరై 23 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఏపీఏ ఎస్టేటు జీఎం బండి.సత్య నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్ర రెడ్డి , ఐఎన్టియుసి. ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, డీవై పిఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, సీనియర్ పీ.ఓ ఎండీ.మతీన్ హుస్సేన్ తో పాటు క్వార్టర్ల విభాగం సిబ్బంది నల్లవెల్లి మహేందర్, కారుపాకల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య సుల్తానాబాద్**



రాష్ట్ర ప్రజలకు అవినీతికి తావులేని పాలనను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్వీఆర్ గార్డెన్ లో వివిధ గ్రామాలకు చెందిన 68 మందికి రూ.లు 68,07,888 /- ల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్విరామంగా ప్రజల కోసం పనిచేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇందిరమ్మ గృహాలు అర్హులైన ప్రతి ఒక్క నిరు పేదకు అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దే అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని గత ప్రభుత్వం తమ కార్యకర్తలకే పథకాలను అందించిందని కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తుందని అన్నారు. ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా తమకు ఫోన్ చేస్తే స్పందిస్తామని గ్రామాలలో సైతం తమ నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, ధన్నాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, వేగోలం అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, జానీ, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్, చింతల సునీత రాజు, దున్నపోతుల రాజయ్య, ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్ డిప్యూటీ తాహసిల్దార్‌గా శంకర్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల డిప్యూటీ తాహసిల్దార్ గా శంకర్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన దిరాజ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ డీఎస్ఓ ఆఫీసులో డిటిసిఎస్ గా విధులు నిర్వహిస్తున్న శంకర్ ను కాల్వ శ్రీరాంపూర్ డిప్యూటీ తాహసిల్దార్ గా బదిలీపై వచ్చారు.

## పాఠశాల మోటార్ పంపుకు విరాళం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాల మిషన్ భగీరథ పంపు నీరు ఓవర్ హెడ్ ట్యాంకు నీరు ఎక్కించేం దుకు మెనీ మోటార్ పంపు కోసం జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్షా చేపూరి మల్లేష్ గౌడ్ స్పందించి 5000 , కలకొండ శ్రీనివాస్ రెడ్డి (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్) 5000 ల విరాళం ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. అమ్మ ఆదర్శ పాఠశాల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మాధురి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీల పట్టివేత

**సూర్య మంథని**

అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను మంథని ఎస్ఐ వెంకటకృష్ణ పట్టుకున్నారు. మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామం నుంచి అనుమతులు లేకుండా, దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న లారీలను ఎక్లాస్పూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకొని లారీడ్రైవర్లు నరసింహ, ఆంజనేయులు, రాజు, జంగయ్య ను అరెస్టు చేసి, లారీలను సీజ్ చేసి, మంథని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

# కమాన్పూర్, రామగిరి మండలంలోని నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని 9 గ్రామ పంచాయతీల్లో 8 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా.. ఇక్కడకు కొత్తగా నియామకమైన కార్యదర్శుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జూలపల్లి గ్రామానికి - అంబటి శంకర్, సిద్దిపల్లె గ్రామానికి - జంజర్ల అమల, రొంపికుంట గ్రామానికి - సూది రెడ్డి ప్రవళిక, నాగారం గ్రామానికి - అల్లే రామ్మోహన్, గుండారం గ్రామానికి - బచ్చల ప్రసాద్, పేరపల్లి గ్రామానికి - సామల సాయి శ్రీ, గొల్లపల్లి గ్రామానికి - అమీనా బాను, పెంచికల్ పేట్ గ్రామానికి- కనగంటి రాజ్ కుమార్ లను నియమించగా కమాన్ పూర్ గ్రామం- ఖాళీ గా ఉంది. కమాన్ పూర్ మండలం లో పని చేసిన కార్యదర్శులు.. బదిలీయైన గ్రామాలు, మండలాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జూలపల్లి - వెంకటరమణ - రామారావు పల్లె (పాలకుర్తి ),గుండారం - గర్రెపల్లి నరేష్ - లక్కారం (ముత్తారం ), నాగారం - రేణుక - బెస్తపల్లి (మంథని ), రొంపికుంట - ప్రశాంత్ - పొట్యాల (అంతర్గం ), గొల్లపల్లి - మారుతి - ఖిలావనపర్తి (ధర్మారం ), పెంచికల్ పేట్ - ఆనంద చారి - ఖానాపూర్ (మంథని ), పేరపల్లి - రాజ్యలక్ష్మి - లింగాపూర్ (అంతర్గం ), సిద్దిపల్లె - వికాస్ - రాణాపూర్ ( పాలకుర్తి ) బదిలీ అయ్యారు. రామగిరి మండలం లో 17 గ్రామ పంచాయతీల్లో 16 గ్రామ పంచాయతీలకు సంబంధించిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా.. ఇక్కడకు కొత్తగా నియామకమైన కార్యదర్శుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం పేట గ్రామానికి - మెండి వేణుగోపాల్, బేగంపేట గ్రామానికి-పి. రత్నాకర్, బుధవారం పేట గ్రామానికి- సీహెచ్ రాకేష్, చందనాపూర్ గ్రామానికి-గుండ్రాతి సునీల్ కుమార్, జల్లారం గ్రామానికి-నాజుమా, కలవచర్ల గ్రామానికి- సిహెచ్ శ్రీధర్, లద్నాపూర్ గ్రామానికి-ననువల అరుణ కుమార్, లోంకకేశారం గ్రామానికి - వెలుగోజు మహేందర్, నాగేపల్లి గ్రామానికి-పీ. స్వప్న, నవాబ్ పేట గ్రామానికి-ఏ. శ్యామ్ ప్రసాద్, పెద్దంపేట గ్రామానికి-మెరుగు ఝాన్సీ, పన్నూర్ గ్రామానికి- బీ. ప్రేమలత, రాజాపూర్ గ్రామానికి- డీ. కిరణ్, రత్నాపూర్ గ్రామానికి- జీ. సంతోష్, సుందిళ్ల గ్రామానికి-బీ. రమేష్, ముస్త్యాల గ్రామానికి-ఆశియ నిసహత్, వెంకట్రావుపల్లె గ్రామానికి-బానోత్.కృష్ణ లను నియమించారు. రామగిరి మండలం లో పని చేసిన కార్యదర్శులు.. బదిలీయైన గ్రామాలు, మండలాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆదివారం పేట - శ్రీనివాస్ - నగరంపలి (మంథని ), బేగంపేట- రామ్మోహన్- నాగారం (కమాన్పూర్ ),చందనాపూర్ - స్వాతి - పోతారం(మంథని ),బుధవారం పేట - శ్రీధర్- బొంతకుంటపల్లి(సుల్తానాబాద్ ),కల్వచర్ల- శ్రీనివాస్ - చిన్న వోదల(మంథని), లద్నాపూర్ - పోచం - రచ్చ పల్లి (మంథని ), లోంక కేసారం-అమల - సిద్ది పల్లె (కమాన్పూర్ ), ముస్త్యాల - పరశురాం- అంతర్గాం ( అంతర్గాం ),నాగపల్లి -సంతోష్ -గుడిపల్లి (పాలకుర్తి), నవాబుపేట -శ్యామ్ -బిట్టు పల్లి (మంథని) , పన్నూరు- సరిత -పుట్టపాక (మంథని), రాజాపూర్ -వనిత -కన్నాల(మంథని), హరికృష్ణ -జల్లారం - -మంథని, రత్నాపూర్ -రమ్య - - శ్రీరాంపూర్,సుందిళ్ల పూరెల్లి ఆకాష్,మల్లారం (మంథని) , వెంకట్రావుపల్లి - రమాదేవి,మల్యాల(శ్రీరాం పూర్) లకు బదిలీ అయ్యారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ సమావేశం బి.వై.నగర్ లోని కామ్రేడ్..అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ అధ్యక్షులు మల్యాల నర్సయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విజయవంతం చేయడం కోసం కార్యాచరణ రూపొందించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల కు నెలల తరబడి రావాల్సిన వేతనాలు అందించాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఆందోళనాలు నిర్వహించిన ఫలితంగా ప్రభుత్వం స్పందించి 150 కోట్ల రూపాయలు ప్రత్యేక ఫండ్ విడుదల చేయడం జరిగిందని,రాజన్న సిరిసిల్ల జిల్లాలో 736 మంది కార్మికులకు 4 కోట్ల 19 లక్షల రూపాయల పెండింగ్ బకాయిలు విడుదల అయి నందున ప్రభుత్వానికి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదా లు తెలియజేస్తున్నామని అన్నారు.గ్రామపంచా యతీ కార్మికులకు నెలకు18 వేల రూపాయల వేతనాన్ని అందించాలని కోరారు.అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు సంబంధించి వేతనా ల పెంపు,మల్టీపర్పస్ విధానం రద్దు,ప్రమాద బీమా సౌకర్యం,కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ తదితర అంశాలపై ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల లో నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వర్కొలు మల్లయ్య,బుర్ర శ్రీనివాస్, అంజయ్య,గంగ రాజు,మహేష్,శేఖర్,అనిల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎఫ్‌సిఎం వోరగంటి

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బోకెను అందజేసి శాలువాతో సన్మానించారు. ఆహార భద్రత కమీషన్ బృందం, ఈ సందర్భంగా రాష్ట్రంలో ఆహార భద్రత చట్టం అమలు అవుతున్న తీరును సిఎం రేవంత్ రెడ్డితో చర్చించినట్లు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రానికి వాటర్ ప్యూరిఫైయర్ అందజేత

**సూర్య, తిమ్మాపూర్**



మండలంలోని ఇందిరానగర్ గ్రామ పరిధిలో గల సంగెంపల్లి అంగన్వాడి కేంద్రానికి బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ రోహన్ కార్తీక్, మాజీ సర్పంచ్ మెంగని రమేష్ లు కలిసి రూ.15 వేల విలువగల వాటర్ ప్యూరిఫైయర్ ను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్ అందజేసినట్లు చెప్పారు. అనంతరం మాజీ సర్పంచ్ మెంగని రమేష్ బ్యాంక్ మేనేజర్ రోహన్ కార్తీక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సాయిరాం క్యాషియర్ కుమారస్వామి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ శ్రీ, బ్యాంకు గోల్డ్ అడ్వైజర్ బ్రహ్మచారి, అంగన్వాడీ టీచర్స్ స్వరూప, గ్రామస్తులు, బోయిని తిరుపతి పాల్గొన్నారు.

## విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం

**-కస్తూర్బ గాంధీ విద్యాలయం ఆకస్మిక తనిఖీ...**

**-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**

**సూర్య, గంభీరావుపేట**



ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ విద్యాలయన్నీ శనివారం ప్రభుత్వ విప్ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు...భోజనం, వసతలు గురించి అడిగి తెలుసుకున్నారు.. అలాగే మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలని సూచించారు..సరిపడా టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్నమని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకపోగా విద్యారులకు సరిపడ టాయిలెట్స్ నిర్మిస్తామని అన్నారు.ఏమైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు..విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు..త్వరలోనే బోరు వేపిస్తానని అన్నారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజి సర్పంచ్ శ్రీధర్ పంతులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు జిల్లా ఉపాధ్యాక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మండల అధ్యక్షుడు హమీద్ నాయకులు గడ్డం నర్సయ్య పట్టణ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్ కస్తూర్బా గాంధీ విద్యాలయం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు..

## బేగంపేటలో వెయ్యి లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

**-18 లీటర్ల గుడుంబా స్వాధీనం**

**-చాకచక్యంగా టాస్క్ ఫోర్స్ దాడులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామ శివారులో గుడుంబా తయారీదారులపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. తయారీకి సిద్ధంగా ఉన్న 1000 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. 18 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకున్నారు. బేగంపేట గ్రామం కంచర చెరువు ప్రాంతంలో గుడుంబా తయారు చేస్తున్నారనే అనే పక్కా సమాచారం మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ కనకం ఏలియా, మహేందర్, కానిస్టేబుల్స్ చంద్రశేఖర్,సునీల్, సంఘం రాజేందర్ లు ఈ దాడులు పాల్గోన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ అయజ్**

**సూర్య, జమ్మికుంట**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ సూచించారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటే మన నివాస ప్రాంతాలలో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతే కాకుండా వాహనాలకు సంబంధించిన పాత వాహనాల టైర్లను, కొబ్బరి బొండాలతో నీటి నిల్వలు ఉండే ఇతర వస్తువులను మన నివాస ప్రాంతాలలో ఉంచకూడదని అన్నారు. నివాస ప్రాంతాలలో నీటి నిల్వలు ఉండకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో తప్పని సరి వసరమైతే మున్సిపల్ ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండడం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆయజ్ సూచించారు.

## అధిక వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

**సూర్య, చొప్పదండి**



ప్రస్తుతం అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు.మున్సిపల్ కార్యాలయంలో శనివారం వార్డు ఆఫీసర్, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విషజ్వరాలు బారిన పడకుండా నీటిని కాచి చల్లార్చుకొని త్రాగాలని తెలిపారు. చెత్త, చెదారం రోడ్ల పై, మురుగు కాలువల్లో వేయకూడదన్నారు.అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని హెచ్చరించారు.అత్యవసర సేవల కోసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ఇంచార్జిలుగా సానిటరీ ఇన్స్పెక్టర్ ఏ. అంజయ్య -9849937171, ఎం డి. ఇమ్రాన్ అలీ - 7416474845, కె. అమర్ -9949471987 లో సంప్రదించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్,కె. శ్రీధర్ రెడ్డి,పి. రవీందర్,ఆర్. సుధాకర్,ఎన్. రాజయ్య,టీ. లలిత పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలు బదిలీ

**సూర్య, ఇల్లంతకుంట**

మండలం లోని గాలిపల్లి లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో (ఆరోగ్య ఉప కేంద్రం )విధులు నిర్వహిస్తున్న ఏఎన్ ఎం బి ఆర్ సులోచన, వల్లంపట్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో విధులు నిర్వహిస్తున్న విజయరాణి లు బదిలీ అయ్యారు. బి ఆర్ సులోచన గాలిపల్లి నుండి బోయినిపల్లి మండలం వర్ధవెల్లి కి, విజయరాణి వల్లంపట్ల నుండి కొత్తపల్లి మండలం అసిఫ్ నగర్ కు బదిలీ పై వెళ్లారు.

## పిల్లలను తమ పిల్లలుగా భావించి విద్యా బుద్దులు నేర్పాలి

**-సముద్రాల అంజయ్య**

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన సముద్రాల అంజయ్య, చొప్పదండి పద్మ బదిలీపై వెళ్లిన సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న సముద్రాల అంజయ్య మాట్లాడుతూ పని చేసిన పాఠశాల లో విద్యార్థులను తమ పిల్లలుగా భావించి మంచి క్రమశిక్షణతో ఉన్నతంగా తీర్చి దిద్దడం జరిగిందనీ తెలిపారు.తమ వంతు సూచనగా అంకిత భావంతో,పట్టుదలతో పని చేస్తే ఇప్పుడున్న పోటీ ప్రపంచంతో ముందుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ.మొహియుద్దీన్,ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకట రమణ, శ్యాంసుందర్, ఉమాదేవి,సుజాత,సిఆర్పి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21 జూలై 2024




## మున్నూరు కాపులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**-గంభీరావుపేటలో మున్నూరు కాపుల ఆత్మీయ సత్కారం...**

**- నా సహాయం ఎప్పుడూ ఉంటుంది..**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**సూర్య గంభీరావుపేట**

మున్నూరు కాపులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని వారికి ఎప్పుడూ నా సహాయ సహకారాలు ఉంటాయని ప్రభుత్వ వీప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. గజమాలతో ఆయనను మున్నూరు కాపులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రజల ఆశీర్వాదంతో ఈ స్థాయిలో ఉన్నానని, మున్నూరు కాపులు వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నారని వేరే కులాలతో కాపులకు మంచి అనుబంధం ఉంటుందని అన్నారు. విద్యా చాలా ముఖ్యమైనదని అందుకే కాపు బిడ్డలు చదువులో కూడా



రాణిస్తున్నారు. ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని మున్నూరు కాపుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. రుణ మాఫీ ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని, రుణమాఫీ అర్హులైన వారందరికీ వస్తుంది. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. రైతు భరోసా దున్నేవాడికే ఇవ్వాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మున్నూరు కార్పొరేషన్ తో అన్ని సంఘాలకు కార్పొరేషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. బీసీల మున్నూరు కాపుల అభ్యున్నతికి కృషి చేస్తానని, మీరు చూపిస్తున్న అభిమానం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, రాబోయే రోజుల్లోనూ మీకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మున్నూరు కాపు జిల్లెల్ల పరుశరాములు జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం నర్సయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ శ్రీధర్ పంతులు జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, కూర సురేష్ గంట అశోక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీదులతో పాటు పలువురు నాయకులు మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని శాలువాతో సత్కారించిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముస్తాబాద్**



మొన్నటి వరకు వున్న ఎస్సై శేఖర్ రెడ్డి బదిలితో వెళ్లడంతో అతని స్థానములో నూతనంగా వచ్చిన ఎస్సై గణేష్ సార్ ను శనివారం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెలరాజు, ఉచ్చిడి బాల్రెడ్డి,ఆరుట్ల మహేష్, తాడేపు కొమురయ్య,మిరు దొడ్డిబాను,శీల ప్రశాంత్,ఎదునూరి బాను, తాళ్ళ విజయ్,ఎద్దండి మహేందర్,తుపాకుల శ్రీనివాస్,బదనకల్ రంజిత్,కుంబాల ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## వస్త్ర పరిశ్రమకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో సెస్ కార్యాలయం ఎదుట ఒక్కరోజు దీక్ష చేపట్టారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఇప్పటికే అంపశయంపై పయనిస్తుందని విద్యుత్ సబ్సిడీ అమలు కాకపోతే పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పేర్కొంటూ వస్త్ర పరిశ్రమ కు ఉచిత విద్యుత్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా బిజెపి పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం,ప్రస్తుత ప్రభుత్వాల వల్ల సిరిసిల్ల వస్త్రా పరిశ్రమ పూర్తిగా నిర్వీర్యం అయి ప్రమాదంలో పడిందన్నారు.వస్త్ర పరిశ్రమ మనుగడ కొనసాగాలంటే విద్యుత్ సబ్సిడీ ఏకైక మార్గమని అన్నారు.10 హెచ్పిల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తూ,ఆపైన ఉన్న వారికి యూనిట్ కు రెండు రూపాయల చొప్పున వసూలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని కార్మికులను ఆదుకునే దిశగా ముందడుగు వేయాలని కోరారు. పాత బకాయిలతో పాటు ఉపాధి మార్గాన్ని చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షా కార్యక్రమంలో కొండ నరేష్, గాజుల సదానందం, కోడం ఆనంద్ బాబు,మోర రవి,మెరుగు శ్రీనివాస్, కోడం రవి,కోడం శ్రీనివాస్,సుంచు ప్రకాష్,తౌటు రాజలింగం,వడ్నాల శ్రీకాంత్,వేముల రజనీ కాంత్, దీక్షా కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి,గాజుల వేణు, దుమాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమం ప్రారంభం

**- పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలి..**

**- ఏ సి డి పి ఓ సుచరిత...**

**సూర్య బోయినపల్లి**

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బోయినపల్లి మండలము వరదవెల్లి లో అమ్మ మాట -అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న ఏసిడి పిఓ సుచరిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలల్లో కొత్త పాఠ్యప్రణాళిక రూపొందించడం జరిగిందని పిల్లలకు నాణ్యమైన చదువుతో పాటు ఆటలు పాటలు,కథలు,స్వేచ్ఛ,కలిపిస్తూన్నామని అలాగే ఉచిత భోజనం కూడా అందిస్తున్నామని అన్నారు.అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించామని అన్నారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని తెలిపారు. సూపర్వైజర్ శంకరమ్మ,ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వసంతి, రమాదేవి, దివ్య విజయ, తల్లులుతదితరులు హాజరయ్యారు.

## గాలిపల్లిలో మొక్కలు నాటిన ఏఎన్ఎం

**సూర్య. ఇల్లంతకుంట**

మండలం లోని గాలిపల్లి లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో విధులు నిర్వహించిన బిఆర్ సులోచన గత 13 సంవత్సరాలనుండి విధులు నిర్వహించి,ప్రభుత్వం బదిలీలు చేపట్టగా శనివారం బదిలీ కాగా,ఆరోగ్య మందిరం ఆవరణలో వనోత్సవం కార్యక్రమంలో భాగంగా సులోచన బదిలీ పై వెళ్లగా గుర్తుగా నాటారు.ఏ ఎన్ ఎం బి ఆర్ సులోచన ఆరోగ్య ఉప కేంద్ర పరిధిలో గల గాలిపల్లి, తాళ్లపల్లి, పత్తికుంటపల్లె, కేశన్నపల్లే, ముస్కాని పేట గ్రామాల ప్రజలకు అందుబాటులో వుండి సేవలు అందించడం పట్ల మన్ననలు పొందింది. రెండవ ఏఎన్ఎం కవిత, ఆశ కార్యకర్తలు ఎస్.లక్ష్మి, బి.భారతి,డి.సరిత,ఏ. అనిత,రుజాన, ఎన్.లక్ష్మి లు చిరు కానుక గా సన్మానం చేసి వీడ్కోలు పలికారు.

## ప్రభుత్వపాఠశాలకు గోడ గడియారాల వితరణ

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 10 గోడ గడియారాలు, అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 7గోడ గడియారాలను మాజీ సర్పంచ్ చెవుల మల్లేశం యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెవుల మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు బడి, గుడిని అభివృద్ధి చేసుకుంటే ఊరు బాగుంటుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారస నేత వంగ రవీందర్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి,వరలక్ష్మి వెంకటస్వామిగౌడ్ ,శివశంకర్, నరేష్,రాజమౌళి, నవీన్,అక్బర్,నరేష్,రవి,సతీష్,అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, చందన, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ హైస్కూల్లో బోనాల సంబరాలు

**- పోతరాజు పులి వేషాలుతో అలరించిన విద్యార్థులు**

**సూర్య బోయిన్‌పల్లి**




బోయిన్పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా బోనాల జాతర సంబరాలు జరిగాయి .ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజు పులి వేషాలు, డప్పు చప్పులతో విద్యార్థుల నృత్యాలు ఎంతగానో గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పోచమ్మకు బోనాలను సమర్పించుకున్నారు. విద్యార్థులు ఈ బోనాల కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా నేత్రపర్వంగా నిర్వహించుకున్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యార్థుల దశలోనే అన్ని పండుగల మీద అవగాహన కలిగేందుకే ఇలాంటి కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించి విద్యార్థులను చైతన్య పరుస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ అన్నారు.

## ప్రజాపాలన సేవా కేంద్రంను సందర్శించిన జిల్లా కలెక్టర్

**- సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ విజ్ఞప్తి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి,పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు.వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు.కలెక్టర్ వెంట డి.పి.అర్.ఓ. వంగరి శ్రీధర్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సస్పెన్షన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఓ ఉపాధ్యాయినిని జిల్లా విద్యాధికారి సస్పెండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించారు. సెలవు విషయమై అధికారికంగా అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన రాధారాణి స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్) టీచర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న రుణాన్ని మాఫీ చేయాలి

**-మానకొండూర్ బిజెపి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి గౌడ్**

**సూర్య ఇల్లంతకుంట**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నుంచి ఇప్పటి వరకు సాంకేతిక కారణాల వల్ల పెండింగ్ లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని బీజేపీ మానకొండూర్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామిగౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంగా వేలాది మంది రైతుల రుణాలు సాంకేతిక కారణాల వల్ల పంట రుణాలు మాఫీ కాక రైతులు అరిగోస పడుతన్నారని సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలోపు చేసిన రుణాల్లో కూడా వేలాది మంది రైతులకు రుణాలు మాఫీ కాలేదని చెబుతున్నారు, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి రైతుకు రుణమాఫీ చెయ్యాలని డిమాండ్ చేశారు.

# అబద్ధాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్

## -మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య జగిత్యాల**



అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు తో కలిసి శనివారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూలక్ష రుణమాఫీ చేశామని, చెబుతూనే, రూ 2 లక్షలు మాఫీ చేస్తున్నట్లు పత్రిక ప్రకటనలు ప్రకటనల కోసం కోట్ల రూపాయల విలువ చేసే ప్రకటనలు గుప్పిస్తున్నారన్నారు.రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టారు రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేసారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టారు అని విమర్శించారు. రైతు భరోసా పేరుతో రబీ, ఖరీఫ్ సీజన్‌లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.. రైతుబంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7,000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించి రైతులను మోసం చేస్తున్నదని అసహనం వ్యక్తం చేశారు. 40 లక్షల పైచిలుకు రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకుంటే కేవలం 11 లక్షల మందినే ఎట్లా ఎంపిక చేస్తారు, 2014, 2018 లో కేసీఆర్ సర్కార్ రుణమాఫీతో పోలిస్తే పావు వంతు రైతులకే అర్హత ఉందా అన్నారు. 2014లోనే కేసీఆర్ సర్కార్ లక్షలోపు రుణాలను మాఫీ చేయడానికి రూ.16,144 కోట్లు వెచ్చించ్చించి సుమారు 35 లక్షల రైతులకు లబ్ది చేకూర్చిందన్నారు.2018 లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్ధిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు. యాసంగి రైతు బంధు లోనే 2 వేల కోట్లు ఎగ్గొట్టారు. వానాకాలం రైతు భరోసా ఊసే లేదు. కోటి 30 లక్షల ఎకరాలకు ఇస్తారనుకున్నా, ఎకరాకు రూ.7500 చొప్పున రూ.10 వేల కోట్లు ఎగ్గొట్టారన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, నాయకులు లోక బాపు రెడ్డి, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

### - ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలి
### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య ఎండపల్లి**



సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఎండపల్లి మండలంలోని అంబారి పేట గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను కలియ తిరుగుతూ పలు సూచనలు చేశారు. ఓపీ రిజిస్టర్,రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు ఐపీ సేవలు రికార్డ్స్, ల్యాబ్ రిపోర్టులు మెడికల్ ఫార్మసీ, గర్భిణి స్త్రీలకు అందుతున్న ప్రసూతి సేవలను వైద్యుల సమయపాలన ను రోగులకు అందుబాటులో ఉన్న త్రాగునీరు సౌకర్యాన్ని, శానిటేషన్ ను పరిశీలించారు. ఆనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రి లో వైద్య సేవలు మెరుగుపరచాలని, గర్భిణుల కు వైద్య సేవలు సాధరణ ప్రసవాలను పెంచాలని, చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ లను అందజేయాలని, సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ ఇతర వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ వో శ్రీనివాస్, తాసిల్దార్ రవికాంత్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, డిపిఓ దేవరాజ్ వైద్యులు లవ కుమార్, సూపర్వైజర్ రమణ, స్టాఫ్ నర్స్ సరోజన, ఫార్మసిస్ట్ చంద్రశేఖర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాల పేరిట మోసానికి పాల్పడ్డ ఐదుగురు నిందితుల అరెస్ట్

### - సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ ఆప్‌లలో పెట్టుబడులు పెట్టి మోస పోవద్దని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. లోకల్ ఆప్ లలో ఉద్యోగాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చి మోసానికి పాల్పడ్డ ఐదుగురు నిందితులను శనివారం అరెస్టు రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లాకు చెందిన ఎర్రబద్ది గోపి( 31),కురుబా అశోక్ (18), మాదిగ బ్రహ్మేంద్ర ( 19), సత్య సాయి పుట్టపర్తి జిల్లాకు చెందిన మాదిగ స్వాతి (19), కురుబ వరలక్ష్మి ,( 21)లు ముఠాగా ఏర్పడి లోకల్ యాప్ లలో ఉద్యోగాల ప్రకటనతో మోసాలకు పాల్పడ్డారని ఎస్పీ వెల్లడించారు. నిందితుల వద్ద నుండి ఒక లాప్ టాప్, 5 మొబైల్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు నింది తుల బ్యాంకు అకౌంట్‌లు సీజ్ చేశామని ఎస్పీ తెలిపారు.ట్రాంజ్ ఇండియా కార్పొరేషన్ నెట్వర్క్ కంపెనీ పేరుతో నిందితులు ఇచ్చిన ఉద్యోగ ప్రకటనను నమ్మి సిరిసిల్ల పట్టణానికి చెందిన దూస రమ్య అనే యువతి ఉద్యోగం కోసం సంప్రదించగా నిందితులు మోసానికి పాల్పడ్డారని ఆయన వెల్లడించారు. బాధితురాలు రమ్య నుండి రెండు మార్లు పదివేల రూపాయలు వసూలు చేసి, ఫోనుకు స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని ఎస్పీ తెలిపారు. రమ్య ఫిర్యాదు మేరకు నిందితుల అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన వెల్లడించారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ జగిత్యాల జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ శనివారం అప్రమత్తం చేశారు. వర్ష సూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయని , ప్రమాదకరంగా ఉన్న చెరువులు, కుంటలు వద్దకు పిల్లలు, యువత ఎవరూ చెరువుల వైపు వెళ్ళొద్దన్నారు. చెరువులు, వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలి పోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసం కు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట కరెంటు స్తంభాల దగ్గర కు ఎవరు వెళ్లకూడదన్నారు.

# ప్రజలు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

## -జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజా పాలన సేవ కేంద్రాన్ని విని యోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు.ప్రజల సౌకర్యా ర్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాల లోని ఎం.పీ.డీ.ఓ. కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల లోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తు దారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాంబాబు, కలెక్టరేట్ ఏవో డిపిఓ వివిధ శాఖ

# బీజేపీ నాయకులు కోడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తున్నారు

## -కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీజేపీ నాయకులు కొడిగుడ్డుపై ఈకలు పీకాలని చూస్తున్నారు.. మా ప్రభుత్వంపై, మంత్రి పొన్నం ప్రభాకర్ మాటల్లో తప్పులు వెతుకుతున్నారు.. ఆయన మాట తప్పని వ్యక్తి.. విద్యార్థి దశ నుండి కష్టపడి ఎదిగి నాయకుడయ్యాడని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీపై, మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలను కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించినారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి శనివారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధాలు ప్రచారం చేయటంలో బిజెపి దిట్ట..వాట్సప్ యూనివర్సిటీ నుంచి గ్లోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు. రుణమాఫీ మీద అడ్డగోలు ఆరోపణలు మానుకోవాలి...రైతుల జోలికి వస్తే బిజెపి నేతలకు బుద్ధి చెప్తాం అని అన్నారు.ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీతో 75% రైతులు లబ్ది పొందనున్నారని పొన్నం ప్రభాకర్ మాటలను వక్రీకరిస్తున్నారు అని అన్నారు.రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారా...రైతుల కళ్ళలో ఆనందాన్ని చూడలేకపోతున్నారా..రైతుల ముఖాల్లో సంతోషం చూస్తుంటే తట్టుకోలేక దృష్టి మరలించే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, కుంభాల రాజు కుమార్, కనకా రెడ్డి, జూపాక సుదర్శన్, చింతల ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.